

# వేగవంతంగా బిటిపిఎస్ పెండింగ్ పనులు పూర్తి

- నిర్దిష్ట గడువులోగా పనుల్లో వేగం పెంచడానికి క్యాలెండర్ ఫిక్స్ చేసి టార్గెట్ విధించాలి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సాంకేతిక సమస్యల సత్వర పరిష్కారానికి వేగవంతంగా విద్యుత్తు ఉత్పత్తి పునరుద్ధరణ
- భద్రాద్రి పవర్ ప్లాంటులో నాన్ టెక్నికల్ ఉద్యోగాలకు స్థానికులకు అవకాశం





**హైదరాబాద్, ఫిబ్రవరి 23, నవభూమి ప్రతినిధి:-** భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు జెన్కో అధికారులను ఆదేశించారు. ఆదివారం ప్రజాభవన్లో భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం అభివృద్ధి పురోగతి పనులపై జెన్కో అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్షించారు. ఈ సమావేశానికి ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా హాజరయ్యారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బిహెచ్ఎల్ కంపెనీ వారు అగ్రిమెంట్ ప్రకారం చేయాల్సిన ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్ పెండింగ్ పనులను పూర్తి చేయడానికి నిర్దిష్ట గడువు నిర్దేశించి దానికి అనుగుణంగా పనులు చేయించాలని అధికారులకు సూచించారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ యూనిట్-1 ఉత్పత్తికి సంబంధించి కాలిపోయిన జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల గురించి ఆరా తీశారు. మరమత్తు పనులు చేయడానికి టెండర్ పిలిచామని, పనులు పురోగతిలో ఉన్నాయని చీఫ్ ఇంజనీర్ పి.వి శ్రీనివాస్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఇలాంటి సంఘటన మళ్లీ పునరావృతమైనప్పుడు విద్యుత్తు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా ఉండడానికి స్పేర్ గా జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ మరొక్కొటి కొనుగోలు చేస్తున్నామని, దీనికి కూడా టెండర్ పిలిచినట్లు చెప్పారు. ఎలక్ట్రికల్, మెకానికల్ కు సంబంధించిన అదనపు పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. జెన్కో పరిధిలోని విద్యుత్తు కేంద్రాల్లో సాంకేతిక సమస్యలతో ఏదైనా సంఘటన జరిగి ఉత్పత్తి నిలిచిపోతే వీలైనంత తొందరగా పునరుద్ధరణ చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవడానికి డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్ అధికారులతో త్రి సభ్య కమిటీ వేయాలని ఆదేశించారు. విద్యుత్తు ఉత్పత్తిలో తలెత్తిన సాంకేతిక సమస్యను పరిష్కరించడానికి తీసుకోవలసిన అన్ని చర్యల గురించి త్రీ మెన్ కమిటీ నిర్దిష్ట గడువులోగా సమీక్షించి తగిన నివేదికను బోర్డుకు సమర్పించాలని, ఆ తర్వాత బోర్డు నుంచి అనుమతి తీసుకొని విద్యుత్ ఉత్పత్తి పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి చేసి సంస్థకు నష్టం రాకుండా దోహదపడాలన్నారు. సరైన నిర్ణయం సకాలంలో తీసుకునే విషయంలో ఆలస్యం కాకుండాత్రి సభ్య కమిటీ ఉపయోగపడుతుందని వివరించారు. భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి బి.హెచ్.ఈ.ఎల్ వారు చేయాల్సిన పెండింగ్ పనులు, భద్రాద్రి థర్మల్ విద్యుత్తు ప్లాంటు పనితీరు, వర్షాకాలంలో బొగ్గు నిల్వ చేయడానికి కావలసిన షెడ్డు నిర్మాణ పనులు, సింగరేణి మైనింగ్ నుంచి భద్రాద్రి పవర్ ప్లాంట్ వరకు బొగ్గు రవాణా చేయడానికి ఏర్పాటు చేస్తున్న రైల్వే లైన్ పనులు, సిబ్బంది వసతి గృహ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పవర్ ప్లాంట్ కు సంబంధించి బిహెచ్ఇఎల్ వారు చేయాల్సిన పెండింగ్ మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ పనుల్లో తప్పనిసరిగా వారు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు. వర్షాకాలం సీజన్లో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు తడి బొగ్గుతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం వల్ల సంస్థకు నష్టం వస్తుందని అధికారులు పేర్కొనడంతో బొగ్గు నిల్వ చేయడానికి కావలసిన షెడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణి మైనింగ్ ప్లాంట్ మణుగూరు నుంచి భద్రాద్రి, థర్మల్ పవర్ స్టేషన్ ప్లాంట్ వరకు కొనసాగుతున్న రైల్వే లైన్ నిర్మాణ పనుల పురోగతి గురించి ఆరా తీశారు. 18.67 కిలోమీటర్ల పొడవునా రైల్వే లైన్ నిర్మాణ పనులకు 201.30 ఎకరాలు భూసేకరణ జరుగుతుందన్నారు. రైల్వే లైన్ పనుల్లో వేగం పెంచడానికి ప్రతి వారం సమీక్ష జరపడంతో పాటు క్యాలెండర్ ఫిక్స్ చేసి పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మరియు సిబ్బంది వసతి గృహ నిర్మాణ పనుల వేగం పెంచాడానికి క్యాలెండర్ ఫిక్స్ చేసి టార్గెట్ విధించాలని సూచించారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రంలో ఏ చిన్న సంఘటన జరిగిన పవర్ ప్లాంటు ఛీప్ ఇంజనీర్ పూర్తి బాధ్యత వహించాలని, వెంటనే ఆ విషయాన్ని తనతో పాటు సీఎండి దృష్టికి తీసుకురావాలన్నరు. ఈ విషయంలో ఆలసత్వం వహిస్తే చర్యలుంటాయన్నారు. పవర్ ప్లాంటులో పని చేయడానికి కావాల్సిన నాన్ టెక్నికల్ కార్మికులను ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ద్వారా స్థానిక గిరిజనులను నియామకం చేసుకోవాలని సూచించారు. విద్యుత్తు ఉత్పత్తికి వాడుతున్న బొగ్గు ద్వారా వస్తున్న బూడిదను వినియోగంలోకి తీసుకురావాడానికి ఆలోచన చేస్తున్నట్లు వివరించారు. స్థానికి ట్రైబల్ యువతను స్వయం ఉపాధి రంగంలో ప్రోత్సహించడానికి బూడిదతో ఇటుకలు తయారు చేయించే యూనిట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపత్యంలో బూడిదతో ఇటుకలు తయారు చేసుకునే యువతకు మంచి లాభం చేకూరుతుందన్నారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి సంబంధించి త్రి-డి వాక్ వే మోడల్ తయారు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెన్కో డైరెక్టర్లు ఆజయ్, సచ్చిదానంధం, లక్ష్మయ్య, ఛీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస్ రావు, రత్నాకర్ రావు, పి.వి శ్రీనివాస్, జేవాకూమార్, రాంప్రసాద్ పాల్గొన్నారు




నవభూమి

తెలంగాణ అనుబంధం

24 ఫిబ్రవరి,2025 సోమవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# యూరియా కొరత లేదు

- రాష్ట్రంలో యూరియా కొరత లేదు
- రైతులు ఆందోళన పడవద్దు- మంత్రి తుమ్మల
- వ్యవసాయాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి తుమ్మల



**హైదరాబాద్, ఫిబ్రవరి 23, నవభూమి ప్రతినిధి:-** ఈ వారంలో 81,800 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా - మంత్రి తుమ్మల రాష్ట్రంలో యూరియా కొరతలేదని, రైతుల ఆందోళనకు గురికావద్దని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. వ్యవసాయాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, ఈ వారంలో రాష్ట్రానికి మరో 81,800 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి రానుందని తెలిపారు. గత యాసంగిలో రైతులు ఫిబ్రవరి 20 నాటికి 6.9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు చేయగా, ఈ సారి 8.80 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని, గత సంవత్సరం ఫిబ్రవరిలో 1.99 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే, ఈ సంవత్సరం ఫిబ్రవరి 20 నాటికి 2.59 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వము నుండి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సిఉండగా, రాష్ట్రానికి 6.81 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని, కేంద్రంతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ, ఎప్పటికప్పుడు పరిస్థితులు వివరిస్తున్నా, రాష్ట్రానికి కేటాయించిన దానిలో 1.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువగా పంపినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే మార్క్ ఫెడ్ వద్ద ఉంచిన 3.08 లక్షల మెట్రిక్ టన్నులతో అవసరం మేరకు అన్ని జిల్లాలకు సరఫరా చేస్తూ ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే మా అధికారులు కేంద్ర అధికారులను కలవడం జరిగిందని, తాను ప్రత్యక్షంగా సంబంధిత మంత్రివర్యులకు లేఖల ద్వారా మా రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను వెంటనే సరఫరా చేయాల్సిందిగా కోరడం జరిగిందని తెలిపారు.

రాష్ట్రానికి సంబంధించిన బిజెపి పెద్దలు కూడా ఈ విషయంలో విమర్శలు మాని మన రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను వెంటనే సరఫరా చేసేలా తమ వంతు కృషి చేస్తే బాగుంటుందని, పెరిగిన విస్తీర్ణం వినియోగం దృష్ట్యా రైతుల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని తమ వంతు బాధ్యత తీస్కొని, రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు మద్ధతు అందిస్తే మంచిదని హితవు పలికారు.. ఇప్పటికే ఢిల్లీకి వెల్లిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు రాష్ట్రానికి కేటాయించిన యూరియా వెంటనే సరఫరా చెయ్యాలని కోరడం జరిగిందన్నారు.

గత యాసంగిలో సాగైన పంటల విస్తీర్ణంతో పోల్చుకుంటే, ఈ సారి నీటి వనరులు, భూగర్భ జలాలు పుష్కలంగా ఉండటం తో ముఖ్యంగా వరి, మొక్కజొన్న పంటల విస్తీర్ణంలో 5 నుండి 10 శాతం వరకు వృద్ధి నమోదైనట్టు, యూరియా వాడకం కూడా గతంతో పోల్చుకుంటే ఇప్పటికే 1.9 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా వినియోగించినట్టు మంత్రి తెలిపారు.

ఐనప్పటికి రాష్ట్ర ప్రభుత్వము పంటకాలం ప్రారంభం నుండే నిత్యం సమీక్షించుకుంటూ, రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు సరిపడ యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకున్నామని, వెస్సెల్స్ కానీ, రైల్వే కానీ రావడంలో ఎక్కడైనా, ఏదైనా జిల్లాకు ఆలస్యమైతే వెంటనే పొరుగుజిల్లాల నుండి తరలిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 1.29 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఫిబ్రవరి 22న 3 %త్ఝునెవం%, 23న 7 , 24న 4 , 25న 7 , 26న 4 , 27న 5 %త్ఝునెవం%, 28న 4 %త్ఝునెవం% మొత్తం 81,800 మెట్రిక్ టన్నులు ఈ వారంలో సరఫరా అవుతుందని తెలియజేశారు. అధికారులు యూరియా సరఫరా విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, కృత్రిమంగా ఎవరైనా కొరత సృష్టించినా, అధిక ధరలకు అమ్మినా కఠిన చర్యలు తీసుకోవల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించడం జరిగింది.

## వేలాల గట్టు మల్లన్న స్వామికి వెండి నాగ పడుగ సమర్పణ



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 23 (నవభూమి):** జైపూర్ మండలకేంద్రం లోని వేలాల గట్టు మల్లన్న స్వామి ఆలయం లో ఆదివారం రోజున ఆర్టీడి (సీఎఫ్ )కాంజర్వేటర్ అఫ్ ఫారెస్ట్ ఆఫీసర్ తిమ్మారెడ్డి–నివేదిత రెడ్డి దంపతులు హైదరాబాద్ వారు మల్లన్న స్వామి కి వెండి నాగ పడుగ సుమారు 70,000 విలువ గలది సమర్పించారు. ఈ కార్యక్రమం లో ఈఓ రమేష్, ఎఫ్ఎస్ఓ భగవంతరావు, ఎఫ్ బిఓ శ్రీధర్, నాయకులు మాజీ ఉప సర్పంచ్ డేగ నగేష్ పటేల్,ప్యాగ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు..

## సంత్ గాడ్గే బాబాను స్ఫూర్తిగా తీసుకోవాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి–నవభూమి–** యువతి,యువకులు సంత్ గాడ్గే బాబాను స్ఫూర్తి గా తీసుకోవాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ అన్నారు.ఆదివారం జిల్లా బిసి సమాజ్ ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబా 150 పాఠశాలలను, అనేక ఆసుపత్రులను నెలకొల్పి పేదవారికి విద్య వైద్యం ఉచితంగా అందించినటువంటి గొప్ప సంఘసంస్కర్తని కొనియాడారు. ఈ తరం యువతి యువకులు సంత్ గాడ్గే బాబా స్ఫూర్తి తీసుకొని సేవా కార్యక్రమాలను కొనసాగించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ సీనియర్ నాయకులు బొలిశెట్టి లక్ష్మణ్, పొట్టాల మల్లేష్,పోరండ్ల శ్రీనివాస్, బద్ది శ్రీనివాస్,గుమ్ముల శ్రీనివాస్,వెన్నంపల్లి మురళి, గుండ్ల లక్ష్మణ్,గుమ్మల సుదర్శన్ పాల్గొన్నారు.

## రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన భీంభరత్

**చేవెళ్ల, ఫిబ్రవరి 23 నవభూమి :** నవాబ్ పేట మండలానికి చెందిన ఓ పత్రిక రిపోర్టర్ మహేందర్ కుటుంబాన్ని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ పామేనా బీం భరత్ పరామర్శించారు.నవాబ్ పేట మండలానికి చెందిన రిపోర్టర్ మహేందర్ గత కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురయ్యారన్న విషయం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ పామేనా భీంభరత్ మహేందర్ స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. మహేందర్ చికిత్స నిమిత్తం కొంత ఆర్థిక సహకారం అందించాడు. వీరితో పాటుగా పాల్గొన్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.



# అంకిత సంస్థ ఆధ్వర్యంలో వన భోజనాలు

- పోలేపల్లి గ్రామంలో ఘనంగా వన భోజనాలు
- హాజరైన అంకిత సంస్థ డైరెక్టర్ నవీన్ కుమార్





**పరిగి, ఫిబ్రవరి 23 (నవభూమి )** అంకిత స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా టీం ఆధ్వర్యంలో నేడు పోలేపల్లి గ్రామంలో "వన భోజనాలు" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి అంకిత సంస్థ డైరెక్టర్లు నవీన్ కుమార్, మల్లారెడ్డి స్టేట్ కోఆర్డినేటర్ డానియల్, పరిగి మాజీ జెడ్పిటిసి సభ్యులు పి చంద్రయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వనభోజనాలలో అందరితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. సిబ్బందితో కలిసి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, టీం సభ్యులందరూ ఇలాగే కలిసిమెలిసి పనిచేస్తూ కార్మికుల అందరితో కలిసి మెలిసి ఉండాలని, కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, మహబూబ్నగర్ జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్లు అంజద్, బషీర్ , సంస్థ ప్రతినిధులు వెంకటయ్య, అనంత్ కుమార్, సాయి తేజ, రవితేజ, విజయలక్ష్మి, అర్చన, కృష్ణయ్య గౌడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# నేడు ఛలో హైదరాబాద్‌కు మాదిగలు తరలిరావాలి


- శాశ్వత పరిష్కారంగా ఎస్సీ వర్గీకరణ జరగాలి
- నేడు జరగబోయే ఎమ్మార్పీఎస్ తెలంగాణా రాష్ట్ర
- కార్యవర్గ సమావేశం విజయవంతం చేద్దాం
- రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చేవెళ్ల ఇంచార్జి బ్యాతల శివశంకర్ మాదిగ
- చేవెళ్ల మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ



**చేవెళ్ల, ఫిబ్రవరి 23 నవభూమి :** ఎమ్మార్పిస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చేవెళ్ల ఇంచార్జి బ్యాతల శివశంకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరగాల్సిన లక్ష డప్పులు వేల గొంతులు సాంస్కృతిక ఉద్యమం తాత్కాలికంగా వాయిదా పడిన నేపథ్యంలో, నేడు హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారన్నారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సమావేశం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం నియమించిన షమీమ్ అక్తర్ కమిషన్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక తప్పుల తడకగా ఉందని శాస్త్రీయంగా విచారణ జరపలేదని అన్నారు . మాదిగలకు కచ్చితంగా 11 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాదిగలు ఎండగడతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో గణపురం గ్రామ అధ్యక్షుడు ఈదులపల్లి రాములు, గొల్లపల్లి గ్రామ అధ్యక్షుడు గాజులగూడెం వెంకటేష్, కందవాడ గ్రామ అధ్యక్షుడు రాయిని మహేందర్, గుండాల గ్రామ అధ్యక్షుడు మల్లేష్, దామరగిద్ద గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి చందు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల గొంతుకగా పనిచేస్తా

- ఎమ్మెల్సీగా గెలిస్తే మహిళా టీచర్లకు ఎలక్ట్రిక్ బైక్ ఫ్రీ
- కార్పొరేట్, రియల్ వ్యాపారులను ప్రభుత్వ టీచర్లు నమ్మకండి
- టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మామిడి సుధాకర్ రెడ్డి



**మెదక్ ప్రతినిధి నవభూమి–** ఉపాధ్యాయులు ఆశీర్వదించి శాసనమండలికి పంపిస్తే వారి గొంతుకగా పనిచేస్తానని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మామిడి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్ లో ఏర్పాటు చేసిన విలేకర్లతో మాట్లాడుతూ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తే మూడోస్థానంలో నిలిచానని, ఈ సారి కూడా ఆశీర్వదించాలని కోరారు.తనను ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఆరు నెలల్లో మహిళా ఉపాధ్యాయు లందరికీ ఫ్రీ గా ఎలక్ట్రిక్ వెహికిల్స్ అందజేస్తానని స్పష్టం చేశారు. కార్పొరేట్, రియల్ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ప్రధాన పార్టీల అభ్యర్థులుగా బరిలో నిలుస్తున్నారని, వారికి ఓటేస్తే ఫోన్ కూడా ఎత్తే పరిస్థితి ఉండదన్నారు.అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్‌కు కామన్ స్కూల్ విధానంవర్తింపజేయాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని అయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యలు, ఉపాధ్యాయుల ఇబ్బందులు కార్పొరేట్ శక్తులకు తెలియవన్నారు. ఉపాధ్యాయ లోకాన్ని సమాజం గమనిస్తుందని, డబ్బులు తీసుకోని ఓటేస్తే ప్రతిష్ట దెబ్బతింటుందని ఓటుకు అమ్ముడు పోవద్దన్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తామని కొందరు అభ్యర్థులు చెబుతున్నారని, పోరాటాల తోనే హక్కులు సాధించు కోవచ్చునన్నారు. సీపీఎస్ సాధన కోసం తన టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేశానని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా గురుకులాల్లో పనిచేసే టీచర్లకు రెండో శనివారం, ఆదివారం సాధారణ సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాను ఎమ్మెల్సీ గా గెలిస్తే టీచర్లకు ఏం చేస్తానో బాండ్ పేపర్ రాసిస్తున్నట్లు తెలిపారు. టీచర్లకు పోస్ట్ ద్వారా బాండ్ పేపర్లు పంపానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల గొంతునొక్కేందుకే కార్పొరేట్ పెట్టుబడులు వస్తున్నారని, టీచర్లంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. టీచర్లు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రతినిధులు నవీన్, సాయిచరణ్ తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జోగమ్మ గారి వెంకట్ రెడ్డి



**చేగుంట ఫిబ్రవరి 23 (నవభూమి)** చేగుంట మండలం బి కొండాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన బేగరి సత్తవ్వ కుటుంబానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అదజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జోగామ్మగారి వెంకట్ రెడ్డి బేగరి నర్సింలు తల్లి బేగరి సత్తవ్వ ఇటీవల కాలంలో మరణించిన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జోగామ్మగారి వెంకట్ రెడ్డి 50 కిలోల బియ్యన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ బేగరి రమేష్, పాలేటి నాగరాజు, గడ్డం బాలరాజు, పెద్దపోత చెంద్రం, బేగరి యాదయ్య, బేగరి ఎల్లం, బేగరి ప్రశాంత్, బేగరి సంజీవ్, మరియూ తదితరులు పాల్గొన్నారు..

# రాయపర్తి రాజరాజేశ్వరుడి ఆలయ అభివృద్ధికి రూ.25,000 విరాళం అందించిన- బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి ఫిబ్రవరి 23 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలోని,విశిష్ట చరిత్ర కలిగిన ప్రముఖ శైవ స్వయంభు శ్రీ రాజరాజేశ్వరుడి ఆలయంలో స్వామివారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా..స్థానిక గ్రామస్తులు,ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలువగా,ఉత్సవ ఏర్పాట్లకు మరియు ఆలయ అభివృద్ధికి రూ,, విరాళంగా అందించిన.మాజీ టిపిసిసి కార్యదర్శి "బిల్లా సుధీర్ రెడ్డి స్థానిక ప్రజలు మాజీ టి పి సి సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఆలయంలో జరగనున్న ఉత్సవంలో అతిథులుగా పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతు సుమారు 250 సంవత్సరాలు చరిత్ర కలిగిన శివాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులపై తప్పక ఉందన్నారు, ఆలయ అభివృద్ధికి సహకరించడం చాలా సంతోషంగా ఉందని,ఇంకా దాతలు ముందుకు వచ్చి,ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోబందెల బాలరాజు,మాచర్ల పరమేష్,గాజుల కరుణాకర్, గారె కుమార్,బొమ్మెర మల్లయ్య గార బిక్షపతి,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆఫీసును ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి మట్టా రాగమయి

**తల్లాడ, నవభూమి, ఫిబ్రవరి 23:** తల్లాడ గ్రామంలో కొత్తగూడెం రోడ్డులో కాంగ్రెస్ పార్టీ ఆఫీసును ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టారాగమై దయానంద్. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు రెండు కళ్ళు సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి, జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని తెలియజేసి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్ రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవాలని,

# ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్షలు



**చేగుంట (ఫిబ్రవరి 24 నవభూమి):** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో గురుకుల ప్రవేశ పరీక్షకై ఎస్టి గురుకుల క్రీడా పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు ఉదయం తొమ్మిది గంటల నుంచి కేంద్రాలకు తరలివచ్చారు. వారికి ఉపాధ్యాయులు హాల్ టికెట్లు పరిశీలించిన అనంతరం కేంద్రాలకు అనుమతించారు. పరీక్ష కేంద్రాల వద్ద చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీదే అధికారం

## పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలి

## బీజేపీ మండల అధ్యక్షుడు అత్తిల్లి అనంత్ రెడ్డి



**చేవెళ్ల, ఫిబ్రవరి 23 నవభూమి :** రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలో వస్తుందని పార్టీ మండల అధ్యక్షుడు అత్తిల్లి అనంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయనను ఆదివారం ముడిమ్యాల గ్రామానికి చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు, సీనియర్ నేత ఊరడి రాములు ఆధ్వర్యంలో కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అనంత రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ గ్రామ స్థాయిలో బలపడుతూ, ప్రజల మద్దతు పెంచుకుంటోందని పేర్కొన్నారు. కార్యకర్తలు ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని కార్యకర్తలకు సూచించారు. కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రైతులకు మద్దతుగా నిలుస్తోందని, 19 వ విడత నిధులను ఈ వారంలోనే విడుదల చేయనున్నట్లు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారని గుర్తుచేశారు. పార్టీ కార్యకర్తలకు ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించిన ఆయన పార్టీని బూత్ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూద శ్రీను, ఊరడి రాములు, ప్రవీణ్, దామరిగిద్ద శ్రీరాములు, ఊరడి మల్లేశ్, అంజయ్య, మహేందర్ తదితర నేతలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కత్తి కార్తీక గౌడు





**చేగుంట ఫిబ్రవరి 24 నవభూమి-** మిరుదొడ్డి మండలం కాసులబాద్ గ్రామ వాస్తవ్యులు శ్రీమతి కొడిమ్యాల అమృత- కీ?శే? సద్గుణాచారి గార్ల కుమార్తె సంధ్య-ప్రశాంత్ చారి ల వివాహ మహోత్సవం సందర్భంగా ఈ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన లిబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ ఈ కార్యక్రమంలో కాసులబాద్ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి యాదగిరి, రంగన్నమైన బిక్షపతి, జోడు మైసయ్య, తాళ్లపల్లి ప్రశాంత్, వెంకట్ గౌడ్, కరుణాకర్, తాళ్లపల్లి బాలయ్య,మల్లాయిపల్లి మాజీ ఉపసర్పంచ్ రాములు మహేందర్ గౌడ్, కంపే రాజు పాల్గొన్నారు

# ఘనంగా కవలల దినోత్సవం



**చేగుంట ఫిబ్రవరి 24 నవభూమి-** చేగుంట మండల కేంద్రంలో ప్రముఖ సంఘసంస్కర్త అయిత పరంజ్యోతి ఆధ్వర్యంలో కవలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ కవలలైన చల్లా రామకృష్ణ, లక్ష్మణు లను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చల్లా రామలక్ష్మణులు మాట్లాడుతూ కవలల దినోత్సవం నిర్వహించినందుకు అయిత పరంజ్యోతి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇద్దరం కవలలైనందుకు సంతోషంగా ఉందని, చేగుంట మండలంలో పుట్టి ఇదే మండలంలో ఇద్దరం ఉపాధ్యాయులుగా పని చేయడం, ఇద్దరం ఉపాధ్యాయులకు సంతోషంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో అయితా పరంజ్యోతి తో పాటు, మనోహరరావు, కట్ట శ్రీను, వంజరి శ్రీను, జర్నల్ సింగ్, స్వాతి నాగరాజు, రఘురాములు, ప్రశాంత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలం వెళ్లే భక్తులకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి 357 ప్రత్యేక బస్సులను కేటాయించిన తెలంగాణ ఆర్టీసీ




**వీపనగండ్ల ఫిబ్రవరి 24 నవభూమి-** తెలంగాణ టీఎస్ ఆర్టీసీ మహాశివరాత్రి పండగా సందర్భంగా మహబూబ్ నగర్, గద్వాల్, నాగర్ కర్నూల్, నారాయణపేట వనపర్తి జిల్లాల పరిసరాల ప్రాంతంలో నుండి మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వెళ్లే భక్తులకు ఈనెల 23 నుండి 27 వరకు తెలంగాణ ఆర్టీసీ 357 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలంగాణ టిఎస్ఆర్టిసి ఓ ప్రకటన తెలిపింది. అలాగే ఎవరైనా భక్తులు లేదా ప్రయాణికులు గుంపులుగా లేదా సమొహితంగా 30 మందికి పైగా ఉన్నచో వారి ప్రాంతాలకు వచ్చి ప్రజలను పికప్ చేసుకుంటామని ఈ ప్రకటనలో టీఎస్ఆర్టీసీ తెలిపింది. అలాగే వనపర్తి డిపో నుండి మహాశివరాత్రి పండగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 43 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ ఓ ప్రకటన విడుదల చేశారు. వచ్చే పోయే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా మేనేజర్ తెలంగాణ ఆర్టీసీ బస్ స్టేషన్లలో చలువ పదిరిలు అలాగే వాలంటీర్లను నియమించి తాగునీరు అందిస్తామని అన్నారు.

